క్లుప్తంగా

బీఆర్‌ఎస్‌లో చేరిక



పెబ్బేరు రూరల్: ఉమ్మడి పెబ్బేరు మండలంలోని పలు గ్రామాలకు చెందిన వివిధ పార్టీల నాయకులు ఆదివారం జిల్లా కేంద్రంలో వ్యవసాయశాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. తిప్పాయిపల్లి, తాటిపాముల, శ్రీరంగాపురం, కంభాళాపురం, నాగరాల, జానంపేట, అయ్యవారిపల్లి, శాఖాపూర్, రాంపురం, రామమ్మపేట, మునగమోనిదిన్నె, బూడిదపాడు గ్రామాలకు చెందిన 250మంది పార్టీలో చేరగా, మంత్రి గులాబీ కండువా కప్పి ఆహ్వానించారు.

అందరి సంక్షేమానికి కృషి

ఆత్మకూర్: అందరి సంక్షేమానికి సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక మార్కెట్ యార్డు ఆవరణలో 30మంది లబ్ధిదారులకు గొర్రెల యూనిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండో విడతలో రూ.6.085కోట్లతో 3.38లక్షల మందికి గొర్రెల యూనిట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. లబ్ధిదారులు ఆర్థికంగా రాణించాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గాయత్రి, వైస్‌చైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి, ఎంపీపీ బంగారు శ్రీను, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రవియాదవ్, శ్రీధర్‌గౌడ్, సింగిల్‌విండో చైర్మన్ కృష్ణమూర్తి, లక్ష్మీకాంత్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎస్‌ఏ రాజు, వైస్‌ఎంపీపీ కోటేష్ పాల్గొన్నారు.

ఎల్‌ఓసీ అందజేత



కొత్తకోట రూరల్: మండలంలోని పాలెం గ్రామానికి చెందిన జశ్వంత్‌రెడ్డి అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లోని నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. అతడి వైద్యఖర్చుల నిమిత్తం సీఎం సహాయనిధి నుంచి మంజూరైన రూ.2.50లక్షల ఎల్‌ఓసీని ఆదివారం బాధిత కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అందజేశారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్‌చైర్మన్ వామన్‌గౌడ్, విశ్వేశ్వర్, చెన్నకేశవరెడ్డి, ఆకుల శ్రీనివాసులు, మోహన్‌కుమార్, మైబు, అలీం, రాజు, మన్యంకొండ, పెద్దిరాజు పాల్గొన్నారు.

వైశాఖాపూర్‌లో శ్రమదానం

పెబ్బేరు రూరల్: మండలంలోని వైశాఖాపూర్‌లో ఆదివారం సర్పంచ్ మేకల రవికుమార్ యాదవ్ ఆధ్వర్యంలో శ్రమదానం నిర్వహించారు. స్వచ్ఛ ఆదివారం కార్యక్రమంలో భాగంగా వీధులను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో పారిశుద్ధ్యం లోపించకుండా ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.

కరాటే విద్యార్థులకు బెల్టులు ప్రదానం



గోపాల్‌పేట: మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో ఆదివారం మాస్టర్ సురేందర్ ఆధ్వర్యంలో కరాటే విద్యార్థులకు బెల్టుగ్రేడింగ్ పరీక్షలు నిర్వహించారు. వివిధ విభాగాల్లో ప్రతిభ కనబర్చిన 18మంది విద్యార్థులకు ఎస్‌ఐ వెంకటేశ్వర్లు బెల్టులను ప్రదానం చేశారు.

ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

ఆత్మకూర్: అంగన్‌వాడీ టీచర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి, కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని సీఐటీయూ జిల్లా నాయకుడు దామోదర్ డిమాండ్ చేశారు. అంగన్‌వాడీల సమ్మెలో భాగంగా ఆదివారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించారు. విజయలక్ష్మి, రాణి, నిర్మల, రఫీకాభాను, ఖాజియా, స్వర్ణలత, మంజుల, రేణుకలత పాల్గొన్నారు.
అమరచింత: తహసీల్దార్ కార్యాలయం ఎదుట అంగన్‌వాడీలు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఆర్‌ఎన్ రమేష్ మాట్లాడుతూ అంగన్‌వాడీల సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం మొండివైఖరి అవలంబించడం తగదన్నారు. అంగన్‌వాడీల పోరాటంలో లేని సంఘాలతో ఇటీవల మంత్రి సత్యవతి రాథోడ్ చర్చలు జరపడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. నాగేంద్రమ్మ, మంజుల, వజ్రమ్మ, పద్మ, రాధ, హేమప్రభ పాల్గొన్నారు.

మహిళ అదృశ్యం

పెబ్బేరు రూరల్: జిల్లా కేంద్రంలోని భగత్‌సింగ్ నగర్ కాలనీకి చెందిన శిరీష అదృశ్యమైనట్లు ఎస్‌ఐ యుగంధర్‌రెడ్డి తెలిపారు. ఈనెల 15న ఆమె భర్త శ్యాంసుందర్‌తో గొడవపడి ఇంటి నుంచి వెళ్లి తిరిగిరాలేదని పేర్కొన్నారు. కుటుంబసభ్యులు ఆమె కోసం వెతికినా ఫలితం లేకపోయిందన్నారు. శిరీష తల్లి నారాయణమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.



ఆత్మకూర్ ఎంపీడీఓ కార్యాలయంలో..



గోపాల్‌పేటలో..



పెబ్బేరు మండలం పెంచికలపాడులో..

త్రివర్ణ పతాకం రెపరెపలు

- ఘనంగా తెలంగాణ జాతీయ సమైక్యతా దినోత్సవం
- గ్రామగ్రామాన సంబరాలు

పెబ్బేరు రూరల్: తెలంగాణ జాతీయ సమైక్యతా దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, విద్యాసంస్థల్లో జాతీయజెండా ఎగరవేశారు. వనపర్తి, శ్రీరంగాపురం, పెబ్బేరు మండలాల్లో మహనీయుల త్యాగాలను స్మరించుకున్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓలు, తహసీల్దార్లు, ఎస్‌ఐలు, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.
ఆత్మకూర్: పట్టణంలో జాతీయ జెండా రెపరెపలాడింది. ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, విద్యాసంస్థల్లో జాతీయ సమైక్యతా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించి, బహుమతులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ బంగారు శ్రీనివాసులు, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎస్‌ఏ రాజు, మున్సిపల్ చైర్‌పర్సన్ గాయత్రి, సింగిల్‌విండో చైర్మన్ కృష్ణమూర్తి, లక్ష్మీకాంత్‌రెడ్డి, తహసీల్దార్ రాజు, సీఐ రత్నం, ఎస్‌ఐ నరేందర్ పాల్గొన్నారు.
వీపనగండ్ల: మండల పరిషత్ కార్యాలయంపై ఎంపీపీ మల్లేశ్వర్‌రావు, రెవెన్యూ కార్యాలయంపై తహసీల్దార్ వరలక్ష్మి, వ్యవసాయ కార్యాలయం వద్ద ఏఓ డాకేశ్వర్‌గౌడ్, పంచాయతీ వద్ద సర్పంచ్ నర్సింహారెడ్డి, పీహెచ్‌సీ ఆవరణలో వైద్యాధికారి వంశీకృష్ణ, పశువైద్యశాలలో వెటర్నరీ అసిస్టెంట్ శివాజీ జాతీయ జెండాను ఎగరవేశారు. కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.
పాన్‌గల్: మండల కేంద్రంతోపాటు అన్ని గ్రామాల్లో జాతీయ సమైక్యత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామ పంచాయతీలు, విద్యాసంస్థల్లో జాతీయ పతాకం ఎగరవేశారు. కార్యక్రమంలో ఎంపీపీ మామిళ్లపల్లి శ్రీధర్‌రెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ చక్రపాణి, ఎంపీఓ రఘురాములు, పీహెచ్‌సీ డాక్టర్ చిరంజీవి పాల్గొన్నారు.
మదనాపురం: జాతీయ సమైక్యత దినోత్సవాన్ని పురస్కరించుకుని గ్రామగ్రామానా జాతీయ జెండా ఎగరవేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ అబ్రహం లింకన్ తదితరులు పాల్గొన్నారు.
గోపాల్‌పేట: ఉమ్మడి గోపాల్‌పేట మండలంలో జాతీయ సమైక్యత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు, అధికారులు జాతీయ పతాకం ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీపీలు సంధ్య, సేనాపతి, జెడ్పీటీసీ భార్గవి పాల్గొన్నారు.
అమరచింత: మున్సిపాలిటీతోపాటు మండలంలో జాతీయ సమైక్యతా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయంలో చైర్‌పర్సన్ మంగమ్మ, రెవెన్యూ కార్యాలయంపై తహసీల్దార్ చాంద్‌పాషా, మండల పరిషత్ కార్యాలయంపై ఎంపీడీఓ జ్యోతి, పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌ఐ జగన్మోహన్ జాతీయ పతాకాన్ని ఎగరవేశారు. గ్రామపంచాయతీల్లో సర్పంచ్‌లు జాతీయ జెండాను ఎగరవేసి వేడుకలు నిర్వహించారు.
వనపర్తిటౌన్: తెలంగాణ జాతీయ సమైక్యతా దినోత్సవాన్ని జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ గట్టుయాదవ్ జాతీయ పతాకం ఎగరవేశారు. ఆర్‌అండ్‌బీ, విద్యుత్‌శాఖ, ఆర్టీసీ డిపోలో వేడుకలను ఘనంగా నిర్వహించారు.
ఖిల్లాఘనపురం: మండలంలో జాతీయ సమైక్యతా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలపై జాతీయ జెండా ఎగరవేశారు. కార్యక్రమంలో ఎంపీపీ కృష్ణానాయక్, తహసీల్దార్ పాండునాయక్, ఎంపీడీఓ విజయ్‌కుమార్, ఎస్‌ఐ శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.



అమరచింత మున్సిపల్ కార్యాలయం వద్ద జాతీయ జెండాకు సెల్యూట్ చేస్తున్న చైర్‌పర్సన్ మంగమ్మ



వనపర్తిలో జాతీయ జెండాకు సెల్యూట్ చేస్తున్న మున్సిపల్ చైర్మన్ గట్టుయాదవ్



పాన్‌గల్ ఎంపీడీఓ కార్యాలయంలో..



వీపనగండ్లలో..



మదనాపురం తహసీల్దార్ కార్యాలయంలో..

పెరియార్ రామస్వామి సేవలు మరువలేనివి

వనపర్తిటౌన్: ప్రజల పక్షాన పెరియార్ రామస్వామి చేసిన పోరాటాలు, సేవలు మరువలేనివని ప్రజా వాగ్గేయకారుడు రాజారాం ప్రకాష్ అన్నారు. జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో ఆదివారం టీజేఏసీ ఆధ్వర్యంలో పెరియార్ రామస్వామి నాయకర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం రాజారాంప్రకాష్ మాట్లాడుతూ కులవ్యవస్థతో వచ్చిందేమీ లేదని, కుల నిర్మూలనతోనే దేశం అభివృద్ధి చెందుతుందని ప్రజల్లో చైతన్యం నింపిన మహనీయుడు పెరియార్ రామస్వామి అని కొనియాడారు. ఆయన స్ఫూర్తితో కులరహిత రాజకీయాలకు యువత నడుం బిగించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు దేవన్ననాయుడు, బండలయ్య, గంధం నాగరాజు, పరమేశ్వరాచారి, మురళీధర్‌చారి, నాగార్జునాచారి, నిదర్శన్‌గౌడ్, డప్పు నాగరాజు, కృపానందం, వెంకటేష్, రాంబాబు, రంగన్న, శేఖర్ పాల్గొన్నారు.

విద్యుత్ బిల్లు చెల్లించాలి

గోపాల్‌పేట: గణేష్ మండపాలకు విద్యుత్ వినియోగానికి సంబంధించిన బిల్లును నిర్వాహకులు తప్పనిసరిగా చెల్లించాలని రేవల్లి ఏఈ శ్రీశైలం ఆదివారం ప్రకటనలో కోరారు. గణేష్ మండపాలను ఏర్పాటు చేసే వారు వినియోగించే బల్బులు, విద్యుత్ దీపాల అలంకరణ, ఫ్యాన్లు తదితర వివరాలను అధికారులకు తెలియజేయాలని సూచించారు. కాగా గతంలో లేనిది ఇప్పుడెందుకని ఏఈని వివరణ కోరగా.. గణేష్ మండపాలు ఏర్పాటు చేసే వారు తాత్కాలిక సరఫరా (క్యాటగిరీ–8) కిందకు వస్తారని, ఇందుకు అనుగుణంగా రూ.1500 నుంచి రూ.5వేలు ప్రభుత్వానికి చెల్లించాల్సి ఉంటుందని వివరించారు.

విరాళం అందజేత

కొత్తకోట రూరల్: మండలంలోని కానాయపల్లి దత్తకోటిలింగేశ్వరస్వామి ఆలయానికి ఆదివారం కొత్తకోటకు చెందిన లక్ష్మీనర్సింగ్‌హోం ఆస్పత్రి డాక్టర్ మోహన, మహేష్ రూ.27,116 విరాళం అందజేశారు. ఆలయంలో నిర్వహించనున్న కోటిలింగాల ప్రతిష్ఠాపన, ధ్యాన కేంద్రం, పంచలోహ లింగం నిర్మాణానికి తమవంతుగా సహకరించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ నిర్వాహకుడు శేఖరయ్య పాల్గొన్నారు.

పోరాటయోధుల స్ఫూర్తితో ముందుకుసాగాలి



పాన్‌గల్‌లో మాట్లాడుతున్న జబ్బార్

పాన్‌గల్: తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుల స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ.జబ్బార్ పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాల ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దొడ్డి కొమరయ్య ప్రాణార్పణతో మొదలైన సాయుధ రైతాంగ పోరాట ఫలితంగా హైదరాబాద్ రాజ్యం ఇండియన్ యూనియన్‌లో విలీనమైందన్నారు. ఎర్రజెండా నాయకత్వంలో భూమి, భుక్తి కోసం జరిగిన పోరాటంలో లక్షలాది ఎకరాల భూమిని దొరలు, జమీందారులు నుంచి స్వాధీనం చేసుకొని పేదలకు పంచినట్లు గుర్తుచేశారు. నాటి నుంచి నేటి వరకు పేదలు, కార్మికులు, రైతుల పక్షాన ఉంటూ ఎర్రజెండా పోరాటం కొనసాగిస్తుందన్నారు. తెల్లరాళ్లపల్లితండాలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు బాల్యానాయక్ ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాలు నిర్వహించారు. కోదండరాములు, వేణుగోపాల్, రాము, కమలాకర్, నిరంజన్, సర్పంచ్ శాంతమ్మ పాల్గొన్నారు.
అమరచింత: తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్ర కమ్యూనిస్టులదేనని సీపీఎం మండల అధ్యక్షుడు, మున్సిపల్ వైస్‌చైర్మన్ జీఎస్.గోపి అన్నారు. పట్టణంలోని గుడిసెల పోరు వద్ద అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో అజయ్, వెంకటేష్, శ్యాంసుందర్, రవి, అనంతమ్మ, వసంత, మంజుల, తిరుమలి శ్రీను, అరుణ్‌కుమార్ పాల్గొన్నారు.
వీపనగండ్ల: మండల కేంద్రంలో సీపీఎం నాయకులు బైక్ ర్యాలీ నిర్వహించారు. మండల కార్యదర్శి బాల్‌రెడ్డి, సర్పంచ్ మౌలాలి, ఆశన్న, వెంకటయ్య, మురళి, ఈశ్వర్, శేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.
పెబ్బేరు రూరల్: జిల్లా కేంద్రంలో సీపీఎం నాయకులు బైక్ ర్యాలీ నిర్వహించారు. పట్టణ కార్యదర్శి కురుమయ్య, పుట్ట ఆంజనేయులు, పరమేశ్వరాచారి, రమేష్, లక్ష్మి, గట్టయ్య, రాములు, మన్యం, స్వామి, శేషయ్య, విజయ్‌కుమార్, మద్దిలేటి, వీరేందర్, శ్రీనివాసులు, రత్నయ్య, సాయిలీల పాల్గొన్నారు.

నిరంకుశ పాలనకు చరమగీతం



వనపర్తిలో జాతీయ జెండా ఎగరవేస్తున్న బీజేపీ నాయకులు

వనపర్తిటౌన్/అమరచింత: సర్దార్ వల్లభాయ్ పటేల్ నేతృత్వంలో రజాకర్ల నిరంకుశ పాలనకు చరమగీతం పాడినట్లు బీజేపీ, వీహెచ్‌పీ నాయకులు పేర్కొన్నారు. వనపర్తిలో కాంగ్రెస్, బీజేపీ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఎగరవేశారు. అదేవిధంగా అమరచింతలో సరస్వతి శిశుమందిరంతోపాటు వీహెచ్‌పీ, బీజేపీ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో మేర్వ రాజు, భాస్కర్, నారాయణ, వెంకటేష్, అశోక్ పాల్గొన్నారు.

కృష్ణా జలాలతో ఆలయాల్లో అభిషేకాలు



జమ్మాపూర్‌లో పూజలు చేస్తున్న నాయకులు

పాన్‌గల్: పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ప్రారంభోత్సవం సందర్భంగా నార్లాపూర్ నుంచి తీసుకొచ్చిన కృష్ణాజలాలతో ఆదివారం ఆలయాల్లో అభిషేకాలు నిర్వహించారు. జమ్మాపూర్ ఆంజనేయస్వామి ఆలయంలో సర్పంచ్ చెన్నమ్మ, బీఆర్‌ఎస్ నాయకుడు జ్యోతినందన్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, కృష్ణాజలాలతో అభిషేకం చేశారు. సాయికుమార్‌రెడ్డి, సురేష్‌శెట్టి, నాగరాజు, నిరంజన్‌రెడ్డి, నాగ్రేందం, చంద్రయ్య, నాగరాజునాయుడు, మల్లేష్ పాల్గొన్నారు.
మదనాపురం: మండల కేంద్రంలో అభయాంజనేయస్వామికి కృష్ణాజలాలతో అభిషేకం నిర్వహించారు. అంతకుముందు కలశంతో ఊరేగింపు చేపట్టారు. కార్యక్రమంలో ఎంపీపీ జన్ను పద్మావతి, సర్పంచ్ రాంనారాయణ, బాలు, గోపిస్వామి, చాంద్‌పాషా, రవీందర్‌రెడ్డి, వడ్డె రాములు, నాగన్నయాదవ్, సత్యంయాదవ్, మనోజ్‌కుమార్ పాల్గొన్నారు.
పెబ్బేరు రూరల్: ఉమ్మడి పెబ్బేరు మండలంలోని పలు ఆలయాల్లో కృష్ణాజలాలతో అభిషేకాలు నిర్వహించారు. కంభాళాపురం, సూగూరు గ్రామాల్లో బైక్ ర్యాలీ నిర్వహించిన అనంతరం ఆలయాల్లో పూజలు చేశారు. సర్పంచ్‌లు మంజుల, వెంకటస్వామి, గౌడానాయక్, రాజవర్ధన్‌రెడ్డి, రాజశేఖర్‌గౌడ్, సితార వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.
అమరచింత: పట్టణంలోని ప్రసిద్ధ ఆలయాల్లో కృష్ణాజలాలతో అభిషేకాలు నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ మంగమ్మ, కమిషనర్ మహమ్మద్ ఖాజా, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎస్‌ఏ.రాజు, రాజేందర్‌సింగ్, రమేష్ ముదిరాజ్, నర్సింహులుగౌడ్, రమేష్ పాల్గొన్నారు.

సభకు తరలిన కాంగ్రెస్ నాయకులు



వీపనగండ్ల నుంచి సభకు వెళ్తున్న నాయకులు

సాక్షి నెట్‌వర్క్: హైదరాబాద్ తుక్కుగూడలో ఆదివారం నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ విజయభేరి మహాసభకు జిల్లా నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివెళ్లారు. నియోజకవర్గ నాయకులు సమకూర్చిన వాహనాల్లో అన్ని గ్రామాల నుంచి సభకు బయలుదేరారు.

మత్స్యకారులకు గుర్తింపుకార్డుల పంపిణీ

ఖిల్లాఘనపురం: మండలంలోని కమాలొద్దీన్‌పూర్‌లో ఆదివారం మత్స్యకారులకు గుర్తింపు కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మత్స్య సహకార సంఘం నాయకులు లక్ష్మయ్య, రామకృష్ణ మాట్లాడుతూ తెలంగాణ వచ్చాక ప్రతి మత్స్యకారుడికి గుర్తింపు లభించిందన్నారు. చెరువులు, కుంటల్లో ఉచితంగా చేపపిల్లలను విడుదల చేయడంతోపాటు చేపల విక్రయానికి సబ్సిడీపై వాహనాలు అందజేయడం సంతోషంగా ఉందన్నారు.

కమిటీల ఏర్పాటు

ఖిల్లాఘనపురం: మండలంలోని కమాలొద్దీన్‌పూర్, వెంకటాంపల్లి గ్రామాల్లో ఆదివారం డప్పుకళాకారుల కమిటీలను రాష్ట్ర అధ్యక్షుడు మైబు ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. వెంకటాంపల్లి గ్రామ గౌరవాధ్యక్షుడిగా పెద్ద ఆంజనేయులు, ఉపాధ్యక్షుడిగా వెంకట్రాములు, ప్రధాన కార్యదర్శిగా చిన్నవెంకట్రాములు, సహాయ కార్యదర్శిగా యాదయ్య, కోశాధికారిగా నర్సింహను ఎన్నుకున్నట్లు తెలిపారు. కమాలొద్దీన్‌పూర్ అధ్యక్షుడిగా చంద్రయ్య, ఉపాధ్యక్షుడిగా ఖాసీం, ప్రధాన కార్యదర్శిగా సుధాకర్, సహాయ కార్యదర్శిగా ఖాదర్, కోశాధికారిగా చంద్రయ్యను ఎన్నుకున్నట్లు పేర్కొన్నారు.

మోదీ హయాంలోనే దేశాభివృద్ధి

అమరచింత: ప్రధానమంత్రి నరేంద్రమోదీ హయాంలోనే దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తోందని బీజేపీ నాయకులు అన్నారు. మోదీ జన్మదినం సందర్భంగా ఆదివారం పట్టణంలోని పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రుల్లో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు మేర్వ రాజు, భాస్కర్, నారాయణ, అశోక్‌కుమార్, రాకేష్‌శెట్టి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా విశ్వకర్మ జయంత్యుత్సవాలు



ఆత్మకూర్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న విశ్వబ్రాహ్మణులు



శ్రీరంగాపురంలో..

ఆత్మకూర్: పట్టణంలోని నీలకంఠేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం విశ్వకర్మ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వకర్మ భగవానుడికి ప్రత్యేక పూజలు చేశారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం విశ్వకర్మ చిత్రపటంతో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ బంగారు శ్రీను, స్వర్ణకారుల సహకార సంఘం రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీనారాయణ, బంగారు భాస్కర్, ప్రకాష్, రాంశేషు, శాంతాచారి, సత్యం, రవి, నరేష్, యాదయ్య, రాజు, బాల్‌రాజు, శ్రీధర్, డీకే ప్రకాష్, జిన్నారం శ్రీను పాల్గొన్నారు.
పెబ్బేరు రూరల్: శ్రీరంగాపురం మండల కేంద్రంలో విశ్వకర్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వకర్మ భగవాన్‌కు ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో రామలింగం, రాంబాబు, ప్రశాంత్, సురేష్, శేఖర్, బాలకృష్ణ, అశోక్, సత్యనారాయణ, భిక్షపతి పాల్గొన్నారు.
కొత్తకోట: పట్టణ సమీపంలోని బ్రహ్మంగారి ఆలయంలో విశ్వకర్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వకర్మ భగవానుడికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వేడుకల్లో ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి పాల్గొని పూజలు చేశారు. సాయంత్రం పల్లకీసేవ నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్‌చైర్మన్ వామన్‌గౌడ్, సీడీసీ చైర్మన్ చెన్నకేశవరెడ్డి, ఎంపీపీ గుంత మౌనిక, మాజీ జెడ్పీటీసీ పి.విశ్వేశ్వర్, ప్రశాంత్, నాగరాజుచారి, ఆనంద్‌చారి, వెంకటయ్యచారి, విశ్వమోహన్, ఎస్.శ్రీనివాసాచారి, వెంకటేష్‌చారి, సురేంద్రచారి, విజయ్, ఆంజనేయులు, రమేష్, అరుణ్‌చారి, లక్ష్మీపతి పాల్గొన్నారు.
ఖిల్లాఘనపురం: మండల కేంద్రంలో విశ్వకర్మ శోభాయాత్రను ఘనంగా నిర్వహించారు. చౌడమ్మగుట్టపై ఉన్న వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం వరకు యాత్ర నిర్వహించి, ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచులు వెంకటరమణ, నిర్మల పాల్గొన్నారు.
అమరచింత: మండల కేంద్రంలో విశ్వకర్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో గోపాలాచారి, చంద్రశేఖర్‌చారి, బ్రహ్మం, ఈశ్వరయ్య, రాములు పాల్గొన్నారు.

గణేష్ ఉత్సవాలకు ముస్తాబు



చిట్యాలతండా పాఠశాల విద్యార్థులు తయారు చేసిన మట్టి గణపతులు

పెబ్బేరు రూరల్: ఊరూరా గణేష్ ఉత్సవాలను వైభవంగా నిర్వహించేందుకు నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు. విగ్రహాల ప్రతిష్ఠాపనకు మండపాలను ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు. సోమవారం వేదమంత్రోచ్చారణల మధ్య గణనాథుడిని ప్రతిష్ఠించి, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నారు. వనపర్తి మండలంలోని చిట్యాలతండా ప్రాథమిక పాఠశాలలో హెచ్‌ఎం రాయినిపల్లి శ్రీనివాసులు ఆధ్వర్యంలో విద్యార్థులు మట్టి గణపతులను తయారు చేశారు.

పరిశుభ్రత అందరి బాధ్యత



వనపర్తిలో చెత్తాచెదారం తొలగిస్తున్న పారిశుద్ధ్య కార్మికులు

వనపర్తిటౌన్: పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని మున్సిపల్ కమిషనర్ విక్రమసింహారెడ్డి అన్నారు. స్వచ్ఛ సర్వేక్షన్‌లో భాగంగా ఆదివారం జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో పిచ్చిమొక్కలు, చెత్తాచెదారాన్ని తొలగించి శుభ్రపరిచారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పట్టణం శుభ్రంగా ఉంటేనే అందరం ఆరోగ్యంగా ఉంటామన్నారు. అదేవిధంగా మహిళలు, విద్యార్థినులకు ముగ్గుల పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో మెప్మా సిబ్బంది బాలరాజు, సరస్వతి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఉమామహేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.
అమరచింత: పట్టణంలోని రాజవల్లి దర్గా పార్కు ఆవరణలో మున్సిపల్ చైర్‌పర్సన్ మంగమ్మ, వైస్‌చైర్మన్ జీఎస్.గోపితోపాటు కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు శ్రమదానం చేశారు. స్వచ్ఛ సర్వేక్షన్‌లో భాగంగా పిచ్చిమొక్కలను తొలగించి, పార్కును శుభ్రం చేశారు. కార్యక్రమంలో కమిషనర్ మహమ్మద్ ఖాజా, బాలగోవింద్, కౌన్సిలర్లు సింధు, లక్ష్మి పాల్గొన్నారు.
కొత్తకోట: పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ నిషేధం పాటించాలని మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసులు కోరారు. స్వచ్ఛ సర్వేక్షన్‌లో భాగంగా పట్టణంలో ఇండియన్ స్వచ్ఛతా లీగ్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పి.సుకేశిని, వైస్‌చైర్‌పర్సన్ జయమ్మ పాల్గొన్నారు.